

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం | 05 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08


## కాంగ్రెస్‌కు ఓటేసి
# ప్రగతికి చోటివ్వండి

### పురపోరులో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి

### మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



మక్తల్, అక్షిత ప్రతినిధి: మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర క్రీడలు, మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పలు వార్డుల్లో జోరుగా ఇంటింటి ప్రచారంలో భాగంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమనగల్ పట్టణం అభివృద్ధి చెందాలంటే హస్తం గుర్తుకు ఓటేసి అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ ..మిగతా 2లో



## బిఆర్ఎస్‌కు ఓటేస్తే
# చెత్తకుప్పల్లో వేసినట్టే

### మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

### మూడు మున్సిపాలిటీలలో చైర్మన్ పీఠాలను కైవసం చేసుకుంటాం

### మీ ఓటుకు విలువ దక్కాలంటే కాంగ్రెస్ కు వేయండి

### రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



మేడ్చల్, అక్షిత ప్రతినిధి: అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే సంక్షేమ పథకాలు అందుకునేందుకు వీలుగా ఉంటుందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ జిల్లాలోని మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీలలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడు ..మిగతా 2లో

## అసెంబ్లీ తలపించేలా
# కాంగ్రెస్ జోరు

2

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### 18వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

### రూ.184 కోట్లతో చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపడతాం

### శ్రీనగర్, భాగ్య నగర్ కాలనిలలో కాంగ్రెస్ ప్రచారానికి అద్భుత స్పందన

### ప్రచారానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి శివశంకర్ గౌడ్



## ఈవీఎంలకు
# కట్టుదిట్టమైన భద్రత

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, అక్షిత ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ ..మిగతా 2లో

## క్యాన్సర్ కట్టడికి
# పకడ్బందీ చర్యలు

### జిల్లా కలెక్టర్ కె. హరిత



ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి : జిల్లాలో క్యాన్సర్ వ్యాధి నివారణకు వైద్య, ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సంపూర్ణత అభియాన్ 2.0లో ..మిగతా 2లో

## కాంగ్రెస్‌కు ఓటేసి ప్రగతికి చోటివ్వండి



**మొదటి పేజీ తరువాయి...**

అభ్యర్థులను గెలిపించాలన్నారు. పేదల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు,ఉచిత కరెంటు బిల్లు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం వంటి పథకాలను అందిస్తున్నామని గుర్తు చేశారు.పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు బాగుపడాలంటే అమనగల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలని మంత్రి స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికలకు వచ్చే ఆరు రోజులు చాలా కీలకమని చెప్పారు.ఈ ఎన్నికల్లో ప్రతీ ఒక్క ఓటు చాలా కీలకమని, పోల్ మేనేజ్ మెంట్ చాలా అవసరమని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపాల్సిన బాధ్యత ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఉందని స్పష్టం చేశారు.మంత్రితో పాటు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈవీఎంలకు కట్టుదిట్టమైన భద్రత

**మొదటి పేజీ తరువాయి...**

మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం నెలవారి తనిఖీలు చేసినట్లు వివరించారు. ఎన్నికల అధికారులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## క్యాన్సర్ కట్టడికి పకడ్బందీ చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**



భాగంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, శిక్షణ ఐ ఎఫ్ ఎస్ అధికారి భార్గవ్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్యాన్సర్ వ్యాధి విస్తరించకుండా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. క్యాన్సర్, క్షయ వంటి రోగాలను ప్రాథమిక దశలలో గుర్తించి తగిన చికిత్సలు అందించినట్లయితే తొలి దశలోని నిర్మూలించవచ్చని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిలో ఎన్నో రకాలు ఉన్నాయని, వ్యాధుల పట్ల ఎలాంటి భయం ఉండకూడదని, జిల్లాలో 128 కేసులు ఉన్నాయని, వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, శిక్షణ ఐ ఎఫ్ ఎస్ అధికారి భార్గవ్ కుమార్ లతో కలిసి బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అధికారులు, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ తలపించేలా కాంగ్రెస్ జోరు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా**

**18వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే**

**రూ.184 కోట్లతో చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపడతాం**

**శ్రీనగర్, భాగ్య నగర్ కాలనిలలో కాంగ్రెస్ ప్రచారానికి అద్భుత స్పందన**

**ప్రచారానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి శివశంకర్ గౌడ్**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను మించి తలపిస్తున్నాయని పట్టణంలో ఎక్కడ చూసినా



కాంగ్రెస్ జోరు కనిపిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలు సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోనీ 18వ వార్డుతో పాటు పలు వార్డులలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, అగ్గనూర్ బస్వం, రాజేందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్ తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కాలనీలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కాలనీవాసులతో ప్రత్యేకంగా కలుసుకొని కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రతి కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీ వసతి కల్పించడం జరిగిందని వివరించారు. షాద్నగర్ పట్టణంలోని 28 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని అలాగే చైర్మన్ సీట్ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ను ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# బిఆర్ఎస్ కు ఓటేస్తే చెత్తకుప్పల్లో వేసినట్టే

**మొదటి పేజీ తరువాయి...**



చింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ కు మూడు చింతలపల్లి సమస్యలు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో సన్న బియ్యం ఎందుకు ఇవ్వలేదని, పేదల కోసం దొరగారు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రతి నిరుపేదకు కొత్త రేషన్ కార్డు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం లాంటి పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా మల్లారెడ్డి దోచుకున్న సంపదను ప్రజలకు ఎలక్షన్ల ద్వారానే అందుతాయని అన్నారు. బిఆర్ఎస్ కు ఓటు వేస్తే అది చెత్తకుప్పల వేసినట్టే అని, మీరు వేసిన ఓటు కు విలువ ఉండాలంటే కాంగ్రెస్ కే వెయ్యాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చే డబ్బులు తీసుకుని కాంగ్రెస్ పార్టీ కి ఓటేసి అన్ని మున్సిపల్ ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఎన్నికలయ్యాక మంత్రిగా వచ్చి మీ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మలిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం యాదవ్, మాజీ డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంచి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దు

## అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కు ఓటువేసి సహకరించాలి

### మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** అభివృద్ధి చేస్తారని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను నట్టేట ముంచిందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని జగన్ గూడ లోని సంపన్ బోల్, ఉద్దెమర్రి గ్రామాల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోవద్దని, మీ సమస్యలు పరిష్కరించే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు సహకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఓటర్లను కోరారు. జగన్ గూడ లోని సంపన్ బోల్, ఉద్దెమర్రి గ్రామాల్లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల దగ్గర చాలా డబ్బులు



ఉన్నాయని, వారి దగ్గర డబ్బులు తీసుకొర్రి గానీ ఓటు మాత్రం కారు కే వేయాలన్నారు. మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు మోసంతోనే గుణపాటం చెప్పాలన్నారు. మూడు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలువబోతున్నారని, కాంగ్రెస్ కు ఓటు వేసి మీ ఓటు ప్రాముఖ్యతను వృదా చేసుకోవద్దన్నారు. నామీద ఎన్ని నిందలు వేసినా మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు చేయాల్సిన పని చేసి తీరుతానన్నారు. నా ఎదుగుదలను చూసి ఓర్వలేనివారే నిందలు వేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడి పనులు చేయించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమలలో ఇంచార్జ్ గజ్జెల నాగేష్, యువ నాయకులు డాక్టర్ భద్ర రెడ్డి, మూడుచింతలపల్లి మండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, నాయకులు, పార్టీ బలపరిచిన అభ్యర్థులు పాల్గొన్నారు. అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ గ్రామంలోని 6వ వార్డు అభ్యర్థి కైర గణేష్ ఎన్నికల ప్రచారంలో దూసుపుకోతున్నారు. తనను మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ శ్రమిస్తానని అన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ప్రజాప్రతినిధి అని చెప్పి వ్యాపారం చేసే వాడిని నేను కాదని, ప్రజా సమస్యలపై శ్రమించి పోరాడే మనిషిని అని అన్నారు.

# బిఆర్ఎస్‌కి సుజీవన్ గుడ్ బాయ్

## కాంగ్రెస్ పార్టీలోకి సుజీవన్

### కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** భారత రాష్ట్ర సమితి పార్టీకి సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు వావిలాల సుజీవన్ గుడ్ బాయ్ చెప్పారు. బుధవారం షాద్ నగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో 16వ వార్డు చెందిన వావిలాల సుజీవన్ ను ప్రత్యేకంగా కలుసుకొని పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో మున్సిపల్ కౌన్సిలర్ బరిలో నిలిచి వందలాది ఓట్లు సంపాదించుకున్నారు. స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు.

తాజాగా రిజర్వేషన్ల ప్రక్రియలో భాగంగా ఈ స్థానం బీసీ మహిళలకు రిజర్వేషన్ చేయడంతో ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు సుజీవన్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో బుధవారం లాంఛనంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి తిరుపతిరెడ్డి వన్నాడ ప్రకాష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఓ వైపు కాంగ్రెస్ మరో వైపు బిఆర్ఎస్

## షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో అనూహ్య సంఘటన

### ఎన్నికల ప్రచారం చేస్తూ ఎదురెదురుపడ్డ రెండు పార్టీల నేతలు



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల లో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. మున్సిపల్ ఎన్నికలలో బాగంగా బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి 17 వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి నజియా బేగం సర్వర్ పాషా కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేసి 19 వ వార్డులో ప్రచారం చేయడానికి వెళ్తుండగా అటు వైపు నుండి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ప్రచారానికి వచ్చారు. దీంతో రెండు పార్టీల కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. అక్కడ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన కార్యకర్తలను వారించడంతో బిఆర్ఎస్ నాయకులు వెళ్లిన తర్వాత కాంగ్రెస్ నాయకులు తమ ప్రచారాన్ని కొనసాగించారు.

# నాగేశ్వరరావు ఆశయ సాధనకు కృషి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ ఉప్పెనపల్లి నాగేశ్వరరావు సంతాప సభ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట పారడైజ్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ వి నాగేశ్వరరావు విద్యార్థి దశలోనే ప్రశ్నించే తత్వం అలవర్చుకొని విద్యారంగా సమస్యలపై అనేక పోరాటాలు

నిర్వహించారని, విద్యార్థి నాయకుడిగా ఎదుగుతున్న క్రమంలో ఈ సమాజంలోని అన్యాయాలను ఎదిరించడానికి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకుని కష్టజీవుల కష్టాన్ని, శ్రమజీవుల శ్రమను దోచుకుంటున్న భూస్వాముల అన్యాయాన్ని ఎదిరించి తన ప్రాంతంలోని అన్ని గ్రామాలలో కూలి సంఘాలను స్థాపించి, కూలి రేట్ల పెంపుకై, రైతులకు




గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని, ఈ సమాజంలోని స్త్రీ పురుష సమానత్వం సాధించాలని, సామాజిక అనిచివేత, ఆ ర్ధిక దోపిడీ లేని సమ సమాజాన్ని స్థాపించాలని ఉద్దేశంతో అనేక పోరాటాలు నిర్వహించారని, కళాకారుడిగా తన పాటలు, నాటికల ద్వారా పోరాట రూపాలను ప్రజలకు వివరించారని, అత్యంత క్రమశిక్షణ గల నాయకుడిగా పార్టీ సిద్ధాంతానికి పూర్తిగా కట్టుబడి పార్టీ అవసరాల రీత్యా ఏ బాధ్యత అప్పగించిన సమర్థవంతంగా నిర్వహించేవారు అని అన్నారు. నాగేశ్వరరావు ఆశయ సాధన కోసం నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు.

ఈ సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి .రాములు, సీనియర్ నాయకులు ఎస్. వాసుదేవరెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వి రమణ, స్కైలాబ్ బాబు, ఉడుత రవీందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య, రాగుల రమేష్, బొట్ల చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు టి. ఉప్పలయ్య, కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, మండల కమిటీ సభ్యులు కారు ఉపేందర్, సంటి రవి, మాజీ ఎంపీపీ వర్రె ఎల్లయ్య,

కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దాడబోయిన శ్రీకాంత్ యాదవ్, మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్, నాయకులు యాదవ రెడ్డి , నాగేశ్వరరావు సతీమణి లక్ష్మి, కుమారుడు వినయ్, కోడలు కూతురు, అల్లుడు ఇతర కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారుడుకి 30 రోజులు జైలు శిక్ష



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన శివరాత్రి దేవయ్య అనే వ్యక్తి గత రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనం నడుపుతూ 11వ సారి పోలీసులకు చిక్కడం తో ట్రాఫిక్ పోలీసులు సదరు వాహనదారున్ని బుధవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా, సదరు వ్యక్తి ని 30 రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప తీర్పు వెల్లడించినట్లుగా కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తెలియజేశారు..

## ట్రూప్ బజార్‌లో భారీ పన్ను దోపిడీ

### ‘కృష్ణ ఎలక్ట్రానిక్స్’ అక్రమ దందాను అడ్డుకునే వారే లేరా ?




**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :** నగర నడిబొడ్డున ఉన్న కోటి బ్యాంక్ వీధిలో పన్ను ఎగవేత దందా యథేచ్ఛగా సాగుతోంది. ట్రూప్ బజార్‌లోని ‘కృష్ణ ఎలక్ట్రానిక్స్’ యాజమాన్యం నిబంధనలను తుంగలో తొక్కి, ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తున్న తీరు ఇప్పుడు సంచలనంగా మారింది.

**అంతర్జాల చెల్లింపులు ఉన్నా రశీదులకు మోక్షం లేదు!**

సాధారణంగా దొంగ చాటు వ్యాపారం అంటే కేవలం నగదుతోనే జరుగుతుందని అనుకుంటారు. కానీ ఇక్కడ విచిత్రం ఏమిటంటే, వినియోగదారులు ఆన్లైన్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేసినప్పటికీ, యాజమాన్యం మాత్రం అసలు రశీదులు ఇవ్వడానికి మొండికేస్తోంది. వందల సంఖ్యలో విద్యుత్ పరికరాలు, విడిభాగాలు విక్రయిస్తున్నా, ఒక్కటంటే ఒక్క అధికారిక పన్ను రశీదు కూడా బయటకు రాకపోవడం వెనుక పెద్ద కుట్రే ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**వినియోగదారులారా తస్మాత్ జాగ్రత్త!**

రశీదు లేకుండా వస్తువులు అమ్ముతూ కృష్ణ ఎలక్ట్రానిక్స్ యాజమాన్యం కోట్లు గడిస్తోంది. కానీ, రశీదు లేకపోవడం వల్ల ఆ వస్తువు పాడైతే వినియోగదారుడు నిలువునా మునిగిపోవాల్సిందే. అడిగితే రకరకాల సాకులు చెబుతూ కస్టమర్లను బురిడీ కొట్టిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, ప్రజలను మోసం చేస్తున్న ఈ దుకాణంపై వాణిజ్య పన్నుల శాఖ అధికారులు మెరుపు దాడులు చేయాలని, ఈ అక్రమ దందాను వెంటనే అరికట్టాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ కొరకు ఎంపిక చేసిన ప్రింటింగ్ ప్రెస్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి ముద్రణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అర్హత గల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎన్నికల గుర్తులు కేటాయించడం జరిగిందని తెలిపారు. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో 347 మంది, భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని 10 వార్డులలో 41 మంది, దేవరకద్ర మున్సిపల్ పరిధిలోని 12 వార్డులలో 40 మంది, అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 2 మున్సిపాలిటీలలో మొత్తం 428 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించడం జరిగిందని, ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం బ్యాలెట్ పేపర్ల ముద్రణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ నోడల్ అధికారి డి.ఆర్.డి. ఓ నర్సింహులు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, ఉద్యాన శాఖ డి.డి.వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలేది ?

### వాగ్దానాలు అమలులో కాంగ్రెస్ విఫలం
### మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి
### అక్రమ అరెస్టులను ఖండించాలి
### బిఆర్ ఎస్ నేత సిద్ధార్థ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వగ్దానాలు అమలు చేయడం పూర్తిగా విఫలమైంది మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక 17వ వార్డులో సిపిఎం బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు సిద్ధార్థ ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరించిందని వారి అవసరాలను తీర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ తో సిపిఎం కలిసి ఎన్నికలలో నిలబడిందని ప్రజలు కాంగ్రెస్ వ్యతిరేకంగా ఓట్లు వేయనున్నట్లు వారన్నారు. 17వ వార్డు నుండి పోటీ చేస్తున్న మధులత పోరాటాలు కుటుంబం నుంచి వచ్చిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత మల్లు స్వరాజ్యం, వెంకట నరసింహారెడ్డి కుటుంబానికి చెందిన వ్యక్తినన్నారు. కుటుంబానికి పోరాటాలు కొత్త కాదని ఎన్నికల్లో వారిని గెలిపిస్తే వార్డు సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు. బి ఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ పార్టీకి చెందిన వారిని సీఎం వస్తున్నాడు నెపంతో అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం, బిఆర్ఎస్ కలిసి ఎన్నికలు పోటి చేయటాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందన్నారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం అనంతరం సిపిఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున వార్డులో ప్రదర్శిన నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం వార్డులో ఇప్పటికి గెలిచే వాతావరణం ఏర్పడింది. కార్యక్రమాల్లో సిపిఎం నాయకులు మల్లు గౌతమ్రెడ్డి జగదీశ్ చంద్ర, మంగారెడ్డి వరలక్ష్మి రమేష్ వంశీ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శ్రవణ్ రెడ్డి లింగారెడ్డి, నారాయణరెడ్డి, సత్యనారాయణ, వాసు, సురేష్ లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపుఖాయం

### షాద్ నగర్ 22వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నడికూడ అనిత రఘునాథ్ యాదవ్ విస్తృత ప్రచారం
### మంచి నీరు, పింఛన్లు , కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, వంటి అనేక పథకాలు తెచ్చిన మహనీయుడు కేసీఆర్
### కెసిఆర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అండదండలతో షాద్ నగర్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం
### “నడికూడ అనిత రఘునాథ్ యాదవ్”




**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని షాద్నగర్ మున్సిపల్ 22వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి నడికూడా అనిత రఘునాథ్ యాదవ్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ 22వ వార్డు అభ్యర్థి నడికూడ అనిత రఘునాథ్ యాదవ్ బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నడికూడ అనిత రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం కోసం గత పాలనలో భారతీయ రాష్ట్ర సమితి ఎన్నో పనులు చేసిందని, ప్రజలు ఇప్పుడు కూడా ఆయన పేరు గుర్తు చేసుకుంటారని అలాంటి చరిత్ర కలిగిన గొప్ప పార్టీకి ప్రజల మద్దతు ఇచ్చి 22వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమను గెలిపించాలని వార్డు ఓటర్లను కోరారు. చరిత్ర కలిగిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ ప్రతి పల్లెలో ప్రతి ఇంటింటికి నల్ల అందించిన మహనీయుడు కేసీఆర్ అని అన్నారు.ఒంటరి మహిళలు , వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు అదేవిధంగా ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసి మాట నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త కేసీఆర్ అని అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 28 వార్డుల్లో అత్యధిక ఓట్లతో ప్రజల ఆశీర్వాదంతో అన్ని స్థానాలు గెలిచి షాద్ నగర్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఆశాభవం వ్యక్తం చేశారు. తాము గెలుపొందిన తర్వాత ప్రజల సమస్యల కోసం పోరాడి సమస్య పరిష్కారమయ్యే వరకు నిరంతరం శ్రమించి కృషి చేస్తామని తమ పోరాటం కేవలం ప్రజల సంక్షేమం కోసం మాత్రమేనని ప్రజలందరూ గమనించి మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా
# జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

**ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తే ఏదైనా సాధించవచ్చు.ఆకాశమే హద్దు**

**అదనపు కలెక్టర్ డా. పి శ్రీజ**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఖమ్మం ఐడివోసి కలెక్టరేట్‌లో స్త్రీ శిశు దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి డా. వేల్పుల విజేత నేతృత్వంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డా. పి శ్రీజ హాజరై బాలికల హక్కులు రక్షణ సాధికారతపై అద్భుతమైన సందేశాన్ని అందించారు.చిల్డ్రన్స్ హోమ్ బాలల సదనం నుంచి వచ్చిన చిన్నారులు వెల్‌కమ్ డాన్స్‌తో ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కే.జీ.బీ.వి విద్యార్థినులు "గుడ్ టచ్ ? బ్యాడ్ టచ్" అంశంపై ప్రదర్శించిన అవగాహన స్కిట్ అందరినీ ఆకట్టుకుని ఆలోచింపజేసింది. అంగన్‌వాడీ చిన్నారులు నిర్వహించిన వెల్ బేబీ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాటలు ఆటలు జిల్లాలు రాష్ట్రాల పేర్లు అధికారుల పేర్లు చెప్పుతూ తమ ప్రతిభను ప్రదర్శించిన విధానం అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ముఖ్యంగా వారి జ్ఞాపకశక్తి అదనపు కలెక్టర్ శ్రీజ మేడంను



విశేషంగా ఆకర్షించింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి.

తల్లిదండ్రులు చిన్ననాటి నుంచే అమ్మాయి?అబ్బాయి అనే తేడా లేకుండా సమాన విలువలు నైపుణ్యాలు నేర్పాలి. బాల్యదశ నుంచే ధైర్యంగా బాధ్యతగా జీవితం ఎదుర్కొనేలా మార్గనిర్దేశం చేయాలి. జిల్లాలో చిన్నారి ప్రోగ్రామ్ ద్వారా బాలికల రక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం" అని ప్రశంసించారు.

జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ "బేటీ బచావో ? బేటీ పడావో కేవలం నినాదం కాదు. ఆడపిల్లలను కాపాడుతూ చదివించి ఉన్నత స్థాయికి చేర్చడమే మా లక్ష్యం. మా శాఖ ద్వారా ప్రతి బాలికకు భద్రత రక్షణ మద్దతు అందిస్తూ వారి లక్ష్య సాధనకు భరోసాగా నిలుస్తాం" అని తెలిపారు.

ఈ సందర్భంగా కేజీబీవీ ట్రైబల్ వెల్ఫేర్ మైనారిటీ వెల్ఫేర్ గురుకులాలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థినులు ఉత్తేజభరితమైన ప్రసంగాలు చేశారు. వివిధ పాఠశాలల విద్యార్థినుల నృత్యాలు పాటలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి.

నిరుపేద కుటుంబానికి చెందిన తండ్రి లేకుండా తల్లితో కలిసి కష్టాల్లో చదువుతూ ప్రతిభ కనబరుస్తున్న ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థిని కే ఐశ్వర్యకు రూ. 10,000ల ప్రోత్సాహక చెక్కును అదనపు కలెక్టర్ శ్రీజ మేడం చేతుల మీదుగా అందజేశారు.ఖమ్మం జిల్లా కేజీబీవీలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులకు చదువు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు మెమెంటోలు అందజేశారు.అనంతరం జిల్లా అధికారులు సీడీపీఓలను జిల్లా సంక్షేమ అధికారి సన్మానించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ గుంటుపల్లి భారతీ రాణి సభ్యులు లక్ష్మణ్ అన్ని ప్రాజెక్టుల సీడీపీఓలు బాల త్రిపుర సుందరి మెహరున్నీసా దయామణి కవిత కమల ప్రియా వీరభద్రమ్మ శారదశాంతి రత్నకుమారి నవ్యశ్రీ వివిధ ప్రాజెక్టు ల సూపర్వైజర్లు జీసీడో వో రూబీ డీసీపీఓ విష్ణువందన సఖి డీ.వీ యాక్ట్ బాలల సదనం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ పోషణ అభియాన్ మహిళా శక్తి కేంద్రం కోఆర్డినేటర్ సమ్రీన్ ఇతర అధికారులు సిబ్బంది వివిధ పాఠశాలల నుంచి వచ్చిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ఘనంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమం..

**అట్టేపల్లి రామప్రభు..**




**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ కాలనీల ప్రజారోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో అట్టేపల్లి లక్ష్మీనారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమం ను ఆర్ బి ఆర్ అపార్ట్ మెంట్స్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి పి షుగర్, ఈసీజీ, ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ మరియు స్థానిక ప్రజా నాయకుడు అట్టేపల్లి రామప్రభు స్వయంగా ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. ఒమేగా హాస్పిటల్స్ డాక్టర్ వెంకటేశ్వర కుమార్,డాక్టర్ గౌతమ్, డాక్టర్ హరీష్, హాస్పిటల్ సిబ్బంది మరియు డనీజా క్యాన్సర్ సెంటర్ నుండి వచ్చిన ప్రముఖ వైద్యులు భాస్కర్ క్యాన్సర్ నివారణ పద్ధతులు , అధునాతన చికిత్సల గురించి ప్రజలకు వివరించారు. మియాపూర్‌లోని ప్రతీ పౌరునికి నాణ్యమైన వైద్య సమాచారం ఇలాంటి మెడికల్ క్యాంపుల ద్వారా అందాలనేదే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు టీమ్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన కార్యక్రమం ను విజయవంతం చేశారు. మున్ముందు మరిన్నీ కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఎన్నికల సంఘం నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు**



**భువనగిరి/ అక్షిత న్యూస్:** ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలు తుచా తప్పకుండా పాటిస్తూ జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలిండం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయా అని చూసుకోవాలన్నారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను చక్కగా అవగాహన చేసుకుని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఈ శిక్షణ తరగతుల లో మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి, మైక్రో అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### పస్తాల సర్పంచ్ బుక్క శ్రీనుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

# మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోగుల విక్రమ్


**పేదల పక్షాన నిలిచిన నాయకత్వానికి ప్రజల మన్ననలు**

**అభివృద్ధి సంక్షేమం సమతుల్యంగా నడిపిస్తున్న సర్పంచ్ బుక్క శ్రీను**

**ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సర్పంచ్ గ్రామ ప్రజల అదృష్టం**

**ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా ముందుకెళ్తున్న సర్పంచ్**

**పేదల సంక్షేమమే దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామానికి మార్గదర్శకం**



**నాగారం అక్షిత న్యూస్ :** మండల పరిధిలోని పస్తాల గ్రామ స్వరాంగాభివృద్ధి దిశగా నిరంతరం అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న పస్తాల గ్రామ సర్పంచ్ బుక్క శ్రీను పుట్టినరోజు సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోగుల విక్రమ్ భావోద్వేగభరితంగా విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. బుధవారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పస్తాల గ్రామం నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందంటే దానికి ప్రధాన కారణం మన సర్పంచ్ బుక్క శ్రీను అంకిత భావమే అని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవని పరమావధిగా భావిస్తూ గ్రామ ప్రజల సమస్యలను తన సమస్యలుగా తీసుకొని పరిష్కారం చూపుతున్న నాయకుడు సర్పంచ్ అని అన్నారు. రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి వసతులు, విద్యుత్, పారిశుద్ధ్యం, పాఠశాలల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామానికి దిశా నిర్దేశం చేస్తున్నాయని ఉపాధి అవకాశాలు, సామాజిక స్పృహ తెంపొందించే కార్యక్రమాలకు సర్పంచ్ చేస్తున్న కృషి గ్రామ భవిష్యత్తుతో బలమైన పునాది అని తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై, ఎలాంటి సమస్యనైనా ఓర్పుతో వింటూ, దాదాపు పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న ప్రజా ప్రతినిధి పస్తాల గ్రామ సర్పంచ్ బుక్క శ్రీను అని, ఇలాంటి నాయకుడు గ్రామానికి లభించడం గ్రామ ప్రజల అదృష్టమని తెలిపారు. మన ప్రియతమ సర్పంచ్ బుక్క శ్రీను ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ, ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పస్తాల గ్రామాన్ని మండలానికే ఆదర్శంగా నిలిపేలా ఆయన నాయకత్వం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, గ్రామ ప్రజలందరి తరపున, మండల యూత్ కాంగ్రెస్ తరపున సర్పంచ్ బుక్క శ్రీనుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

## 12వ వార్డులో హస్తం గుర్తుకు ఓటు వేయండి

**గుండపనేని పద్మ నాగేశ్వరరావు విస్తృత ప్రచారం**

**ఓటు బాధ్యత మీది అభివృద్ధి బాధ్యత మాది**

**అభ్యర్థి గుండపనేని పద్మ నాగేశ్వరరావు**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గుండపనేని పద్మ నాగేశ్వరరావు ప్రచారం లో దూసుకెళుతున్నారు. ప్రచారం లో భాగంగా వినూత్న రీతిలో ఇంటింటికీ బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. ఓటు వేయండి...గెలిపించండి....ఓటు మీది అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తున్నా అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ ల సహకారం తో కోదాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అన్నారు అభివృద్ధిని ఆదరించి కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు.స్థానిక నాయకులు కార్య కర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపు కు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి వీరారెడ్డి కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి ,చందా నిర్మల, తాడేపల్లి గోవిందరావు, వడ్డెంపూడి కృష్ణ ,ఆవుల వెంకటేశ్వరరావు, ఆవుల బాబు, ముక్కపాటి సైదులు, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## చెరువులను చిత్తడి నేలగా గుర్తించిన వాటిని రక్షించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా చెరువులను, చిత్తడి నేలగా గుర్తించిన వాటిని రక్షించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో చెరువులను చిత్తడి నేలల గుర్తింపుపై జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ డివిజన్ అటవీ అధికారి అప్పయ్య, ట్రైనీ ఐ ఎఫ్ ఎస్ భార్గవ్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిత్తడి నేలల క్రింద చెరువులను గుర్తించి రక్షించాలని తెలిపారు. పెంచికల్ పేట మండలంలోని ఎల్లూరు చెరువును చిత్తడి నేలగా గుర్తించడం జరిగిందని, తద్వారా చెరువులు ఆక్రమణకు గురి కాకుండా కట్టడి చేయడం జరిగిందని తెలిపారు. చెరువును అభివృద్ధి చేసి నీటి సామర్థ్యం పెంచడం ద్వారా రైతులకు సాగు నీరు అందించవచ్చని, పశువులకు త్రాగునీరు అందుబాటులో ఉంటుందని, రకరకాల పక్షులు వలస రావడం ద్వారా పర్యాటక సంఘం అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. తిర్యాణి మండలంలోని చెలిమెల ప్రాజెక్టును చిత్తడి నేలగా గుర్తించి అవసరమైన అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, నీటిపారుదల శాఖ ఈఈలు గుణవంతరావు, ప్రభాకర్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు

# అన్ని వర్గాలకు సమన్యాయం చేయడమే సామాజిక న్యాయ దినోత్సవ లక్ష్యం




**ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:** రాష్ట్ర సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులతో సామాజిక న్యాయ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ఫిబ్రవరి 4, 2025న రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దివ్యాంగులు, నిరుపేదలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, వృద్ధులకు న్యాయం, సేవా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. సామాజిక న్యాయం అనేది వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ నుంచే అలవాటుగా మారాలనే ఉద్దేశంతో ఈ రోజున పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి భంగం కలగకుండా ఉండేందుకే కమిషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.




చట్టాలు న్యాయం జరిపించేందుకు ఉన్నప్పటికీ, పిల్లలు చిన్ననాటి నుంచే పెద్దలను గౌరవించే విలువలు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని, పెద్దల పట్ల సామాజిక భద్రత కలిగి ఉండేలా విద్యా సంస్థల నుంచే అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే కేసులు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని, ఇవి కేవలం చట్టాల ద్వారా మాత్రమే కాకుండా సమాజంలో మార్పు వచ్చినప్పుడే తగ్గుతాయని అన్నారు. అందుకే సామాజిక న్యాయంతో పాటు సామాజిక భద్రత కూడా అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిబిసిడిఓ పుష్పలత, ఆర్డీవో సుమ, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపేట్ మున్సిపల్‌లో బీజేపీ ఎన్నికల ప్రచారం

**ఉచిత బస్సు తప్పా కాంగ్రెస్ ఇచ్చింది ఏమి లేదు**

**మల్లారెడ్డి ఎమ్మెల్యేకే పరిమితమని, అభివృద్ధి పనులు చేయడం చాతకాదు**

**మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో పువ్వు గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థుల ను గెలిపించాలని ఓటర్లను ఈటల కోరారు. బీజేపీ అభ్యర్థులు శ్వేత హరిబాబు రెడ్డి, మెగావత్ శాంతి జీవన్ నాయక్, అంకిత రవి నాయక్ తరపున ఎన్నికల ప్రాచారంలో పాల్గొన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నా 25 ఏళ్ల రాజకీయ జీవితంలో నావల్ల సాధ్యం కాదు అని ఏది చెప్పలేదని, ప్రజల కోసం ఎంత కష్టమైనా పడటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక్కడ గెలిచిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి గెలిచిన నాటి నుండి ఒక్క పని కూడా చేయలేకపోతున్నాను అని చెప్తున్నారని, ఎమ్మెల్యే నే పనిచేయలేకపోతే రేపు ఈ వార్డ్ కౌన్సిలర్ ఏం పని చేయగలుగుతారని ఎద్దేవ చేశారు. ఒక ఉచిత బస్సు ప్రయాణంతప్పా, కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేద్నారు. 2 వేల పెన్షన్ 4 వేలు, 4 వేల పెన్షన్ 6 వేలు చేస్తా అని చెప్పారని. కానీ పెంచుడు దేవుడు ఎరుగు కానీ ఈ రెండేళ్లలో భర్తలు చనిపోయిన వారికి, వికలాంగులు అయిన వారికి ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ రావడం లేదన్నారు. ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పారు ఎక్కడ అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయలేదు పైగా తెలంగాణలో లంకె బిందెలున్నాయని వచ్చాను కానీ ఉత్త చిప్ప కేసీఆర్ చేతికిచ్చారని రేవంత్ రెడ్డి చెప్తున్నారని, మరి ఆయన నిధులు ఎలా తెస్తారో సమాధానం చెప్పాలన్నారు. మన అభివృద్ధి ఒక్క బీజేపీతోనే సాధ్యమని, గ్రామానికి వస్తున్న ప్రతిరూపాయి కేంద్ర ప్రభుత్వం పంపిస్తున్నవేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు శ్రీశైలం, నాయకులు నందా రెడ్డి, నరసింహారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ అమర్ మోహన్ రెడ్డి , మేడ్చల్ మున్సిపల్ ప్రెసిడెంట్ శైలజ, జగన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# "పులిపాటి నగర్"లో యుగంధరుడి సందడి

**పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్" కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు**

**పులిపాటి టవర్స్ లో మినీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన తుమ్మల తనయుడు**

**ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం**

**చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ**

**ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన టీజీవో సంఘ రాష్ట్ర నేత ఏలూరి శ్రీనివాసరావు**

**వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి**

**వాకింగ్ ట్రాక్ ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ జోహరా ఫాతిమా**

**యుగంధర్ కు ముందుగానే జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించిన పులిపాటి కుటుంబీకులు**





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** పులిపాటి నగర్ లో "యుగంధరుడు" సందడి చేశారు. పులిపాటి నగర్ వాసులతో మమేకమై ఆద్యంతం ఆనందం పంచారు. "డాక్టర్ పులిపాటి వెల్ఫేర్ అసోసియేషన్" కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి మంగళవారం సాయంత్రం తుమ్మల తనయుడు యుగంధర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఖమ్మం నగరం గొల్లగూడెం రోడ్డులోని డాక్టర్ పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం కొలువుదీరింది. ఈ సందర్భంగా విచ్చేసిన తుమ్మల యుగంధర్ కు పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఘన స్వాగతం లభించింది. పురోహితుల వేద మంత్రాల నడుమ ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణ సాక్షిగా పూలవర్షంతో ఆయనను పులిపాటి నగర్ లోకి ఆహ్వానించారు. అలాగే వివిధ మతాధిపతుల సమక్షంలో యుగంధర్ ను ఆశీర్వదించి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గజ మాలతో శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి బర్త్ డే కేకును కట్ చేయించారు. పులిపాటి ప్రసాద్ సతీమణి పద్మప్రియ కుమార్తెలు శ్రీ వైష్ణవి శ్రీలేఖ్యతో పాటు ఇతర కుటుంబ సభ్యులు యుగంధర్ ను సాదరంగా ఆహ్వానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో యుగంధర్ పాల్గొని మారేడు చెట్టును నాటి పులిపాటి నగర్ లో తన పుట్టిన రోజు జ్ఞాపకాన్ని పదిలం చేసుకున్నారు.

**మినీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన తుమ్మల తనయుడు**

పులిపాటి నగర్ లో అత్యంత అధునాతన సౌకర్యాలతో నిర్మించిన పులిపాటి టవర్స్ లో అన్ని హంగులతో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్ ను తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ లాంఛనంగా ప్రారంభించారు. సకల వసతులతో నిర్మించిన ఈ మినీ ఫంక్షన్ హాల్ ను తిలకించిన యుగంధర్ మంత్రముగ్ధుడయ్యారు.

అలాగే టవర్స్ లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఇక ఓపెన్ జిమ్ ను గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర నేత ఏలూరి శ్రీనివాసరావు ప్రారంభించగా వాటర్ ప్లాంట్ ను నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి వాకింగ్ ట్రాక్ ను ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ జోహారా ఫాతిమా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమామిళ్ల నాగేశ్వరరావు, బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసిరెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**పులిపాటితో నాది చిన్ననాటి అనుబంధం తుమ్మల యుగంధర్**

డాక్టర్ పులిపాటి ప్రసాద్ తో తనకు చిన్ననాటి నుంచే అనుబంధం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఉద్ఘాటించారు. తుమ్మలతో అత్యంత సాన్నిహిత్యంగా ఉండే పులిపాటి తానను కూడా ఎంతో ఆప్యాయంగా పలకరించే వారని తన అనుభవాన్ని పంచుకున్నారు. పులిపాటి నగర్ పేరుతో నిర్మించిన ఈ కాలనీ అభివృద్ధి కోసం ఏర్పాటైన "పులిపాటి వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా యుగంధర్ అభినందించారు. పులిపాటి నగర్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకురాగానే పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తానని స్పష్టం చేశారు. పులిపాటి ప్రసాద్ అనేక రూపాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి వ్యక్తిగత ఆంతరంగికుడిగా పని చేసిన అనుభవం పులిపాటికే దక్కిందని ప్రశంసించారు. ఆ తర్వాత తుమ్మల సహచర్యంతో పార్టీలో అనేక పదవులు ఎంతో నిబద్ధతగా నిర్వహించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో పులిపాటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం పౌరసమితి ప్రముఖులు ఖాదర్ బాబా, గోళ్ళ రాధాకృష్ణ, గుమ్మడివెల్లి శ్రీనివాస్, పోలీసు వెంకన్న, అడ్వకేట్ హైమవతి, కీసర పద్మజారెడ్డి, కొదుమూరి జగన్నాథం, సిద్ధంశెట్టి శ్రీకాంత్ అనంతరెడ్డి, కాజా వెంకటేశ్వరావు, కోదుమూరి భద్రయ్య, బాణాల లక్ష్మణ్,పాలకుర్తి నాగేశ్వర రావు, మజీద్, ఖమ్మం పుర ప్రముఖులు, అత్యధిక సంఖ్యలో ఆ ప్రాంత ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# ఆరు వారాల్లో పుర ఎన్నికల ఖర్చుల లెక్కలివ్వాలి

**మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు రోజు వారిగా ఖర్చు చేసిన వివరాలను ఆరు వారాల్లో ఇవ్వకుంటే చర్యలు**

**జిల్లా ఎన్నికల ఖర్చుల నివేదిక అధికారి విజయ్ కుమార్**



**మక్తల్, అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు రోజు వారిగా ఖర్చు చేసిన వివరాలను ఆరు వారాల్లో ఇవ్వకుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల ఖర్చుల నివేదిక అధికారి విజయ్ కుమార్ తెలిపారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో శ్రీరామ్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ప్రత్యేకంగా ఖర్చుల కోసం బ్యాంకు ఖాతా ఓపెన్ చేశారని..అందులో రోజు వారిగా నిర్వహించిన లావాదేవీలు నమోదు వివరాలు ఉండాలని సూచించారు.వివరాలను మున్సిపల్ కార్యాలయానికి ఆరు వారాల్లో సబ్ మిట్ చేయాలని,ప్రతి అభ్యర్థికి కేటాయించిన లక్ష రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే చర్యలు ఉంటాయని..దీనిని దృష్టిలో పెట్టుకొని ఏడు రోజుల వరకు నిర్వహించే ఎన్నికల ప్రచారంలో ఖర్చు చేయాలన్నారు.వాటి వివరాలను రిసిప్టలతో సహా మున్సిపల్ ఎన్నికల కమిషన్ కి సమర్పించాలని మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు అవగాహన కల్పించారు.

# మీడియా సెంటర్ ప్రారంభించిన కలెక్టర్






**వరంగల్, అక్షిత బ్యూరో:** మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ప్రారంభించారు.

మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి,

డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, ఆర్డీఓ సుమా డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పలత, ఆదనవు పీఆర్ ఓ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

# చింపాంజీ వేషధారణతో కోతుల సమస్యకు చెక్

**సర్పంచ్ నిర్ణయం పట్ల గ్రామస్తుల హర్షం**




**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలోని లింగరాజు పల్లి గ్రామంలో కోతుల బెడదకు చెక్ పెట్టేందుకు సర్పంచ్ వినూత్నంగా చింపాంజీ వేషధారణను ఆశ్రయిస్తున్నారు. చింపాంజీ డ్రెస్ ను పంచాయతీ సిబ్బంది ధరించి గ్రామాల్లో తిరగడం ద్వారా కోతులను భయపెట్టి పరుగులు పెట్టిస్తున్నారు. ఈ వినూత్న ప్రయత్నానికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. మండలంలోని లింగరాజు పల్లి గ్రామ సర్పంచ్ బొడిగే లింగస్వామి చేపట్టిన

వినూత్న ఐడియా కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారంగా భావించి, నిజమైన చింపాంజీలను చూసి భయపడే కోతుల నైజం ఆధారంగా ఈ పద్ధతిని ఉపయోగిస్తున్నారు.

ఈ చర్యతో కోతుల భయం నుండి తాత్కాలిక ఉపశమనం లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ తరహా వేషధారణతో కూడిన కోతుల నివారణ చర్యలు తెలంగాణలోని పలు గ్రామాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

## క్యాన్సర్ కారకాలకు దూరంగా ఉండాలి

**సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**




**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** క్యాన్సర్ కారకాలకు దూరంగా ఉండాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చిన్నమందడి గ్రామంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ పొగాకు, మద్యం మరియు ప్రాసెస్డ్ ఫుడ్ వలన క్యాన్సర్ బారిన పడుతారు అని, కావున ప్రతి వ్యక్తి క్యాన్సర్ కు కారణమయ్యే పదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవటం మరియు వ్యాయామం చేయడంవలన అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చు అని సూచించారు అంతేకాకుండా, శరీరంలో సంభవించే ఆకస్మిక అనారోగ్య మార్పులను గుర్తించి, తగిన వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. డిస్టిక్ మెడికల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ కు సంబంధించిన అన్ని రకాల పరీక్షలను మన వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మరియు మాతా శిశు వైద్యశాలలో చేస్తారు అని తెలిపారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లా గురించి మరియు రోడ్డు భద్రత చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, తహసిల్దార్ పాండు, డిస్టిక్ మెడికల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎంపీ. డీ.వో పరిణిత, సబ్ ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, పారా లీగల్ వాలంటీర్ అహ్మద్, గ్రామ సర్పంచ్ స్వరూప మరియు మాజీ సర్పంచ్ సూర్యచంద్ర పాల్గొన్నారు.

## సామేలు మృతి బాధాకరం : బూత్కూరి వెంకటరెడ్డి



**నడిగూడెం, అక్షిత న్యూస్:** మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన కందుల సామెల్ 74 మృతి చెందటం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి,నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. బుధవారం మృతుని నివాసం వద్ద పార్థివ దేహం పై పార్టీ జెండా కప్పి,పూలమాలలేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను మరణించేంత వరకు సిన్సియర్ కార్యకర్తగా పని చేశాడని, గ్రామం ఒక మంచి కార్యకర్తను కోల్పోయిందన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ వేల్పుల సోమయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ కుమార్, పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు విజయరామారావు,షేక్ మౌలానా, దాసరి రవి, సంపతి శ్రీరాములు,గుండోజు శ్రీను,ఆవుల వెంకన్న,అల్లి వెంకన్న,పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాల తనిఖీ

**అదనపు కలెక్టర్ దీపక్ తివారీ**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలోని తరగతి గదులు, హాస్టల్ వసతులు, మెస్ మరియు ఇతర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని ప్రశ్నించి రిజిస్టర్లను తనిఖీ చేశారు.హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. మెస్‌లో వండుతున్న



ఆహారాన్ని పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు.

కళాశాల మరియు హాస్టల్ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు.

సిబ్బంది విధులపట్ల నిబద్ధతతో ఉండాలని విధుల్లో అలసత్వం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఇటీవల నర్సింగ్ కళాశాల నిర్వహణలో కొన్ని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీ ప్రాధాన్యత సంతరించుకుంది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడమే జిల్లా యంత్రాంగం ప్రధాన ఉద్దేశమని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు, సంబంధిత విభాగాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్‌తోనే సురక్షిత పయనం

**ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించి ఇంటికి వెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ డి.జానకి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో భాగంగా, ట్రాఫిక్ నియమాలను కట్టుదిట్టంగా పాటిస్తూ విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి, అభినందించారు.

సీసీ కుంట పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పీసీ?257 యాదయ్య విధులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించి ఇంటికి వెళ్తున్న సమయంలో, జిల్లా ఎస్పీ దేవరకద్ర పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తిరిగి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో ఆయనకు కనిపించారు. హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వెళ్తున్న కానిస్టేబుల్‌ను గమనించిన జిల్లా ఎస్పీ వాహనాన్ని ఆపి మరీ ఆయనను ప్రశంసించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించడం వల్ల ప్రాణరక్షణ జరుగుతుందని తెలిపారు. అలాగే ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్ల వల్ల జరిగే నష్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా పోలీస్ సిబ్బంది ముందుగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, అప్పుడే సమాజంలో రోడ్డు భద్రతపై సానుకూల మార్పు వస్తుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న కానిస్టేబుల్‌ను గుర్తించి స్వయంగా ఆపి అభినందించడం ద్వారా, రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ నిబద్ధతను జిల్లా ఎస్పీ మరోసారి స్పష్టంగా చాటారు.

## జోనల్ కమిషనర్‌తో అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్‌ల సమీక్ష..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి సమీక్షా సమావేశం జరిపిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు , చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పిఎ సి చైర్మన్ గాంధీ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. అదేవిధంగా చెరువుల సుందరికరణ, చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు మరియు పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని గాంధీ తెలియచేసారు.దీని పై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే సానుకూలంగా స్పందించడం జరిగినది.